హెట్రోడగ్స్‌లో 14 మందికి ప్లేస్‌మెంట్

భీమవరం రూరల్: డిఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులు 14 మంది హెట్రో డ్రగ్స్‌లో ఉద్యోగాలు పొందారని కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు తెలిపారు. తమ విద్యార్థులు ఇటీవల పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో పాల్గొని ఈ ఘనత సాధించారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ప్రత్యేక తర్ఫీదు, శిక్షణ ఇస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్‌జె.సోమరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగావకాశాల కల్పనలో యాజమాన్య నిరంతర కృషి అభినందనీయమన్నారు. పాలకవర్గ సభ్యులు పి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనేక ప్రముఖ కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించేలా చూసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎమ్‌డి.సిర్రాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి.శిరీష్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కదంతొక్కిన ఆశాలు

జాబ్‌చార్ట్‌లోని పనుల కంటే అదనపు పనులు ఆపాలి

అధికారుల వేధింపుల ఆపాల్సిందే

కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా

సమస్యలు పరిష్కరిస్తాం: శిబిరం వద్దకొచ్చి డిఎంహెచ్‌ఒ హామీ

హామీలు కాదు.. అమలు చేయండి: ఆశాలు

ధర్నాలో నినదిస్తున్న ఆశాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని కదంతొక్కారు. తమ విధులకు సంబంధించి జాబ్‌ఛార్ట్ ఉన్నప్పటికీ పిహెచ్‌సిల్లో కొందరు అధికారులు తమచేత అదనపు పనులు చేయిస్తూ వేధిస్తున్నారని, వాటిని తక్షణ ఆపాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఆశాలు మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి ఆశాలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యత లేని సెల్‌ఫోన్లతో యాప్‌లు, ఆన్‌లైన్ పనుల భారం తగ్గించాలని, సచివాలయాల్లో రెగ్యులర్‌గా ఉండాలని ఒత్తిడి చేయరాదని, సెలవులు అమలు చేయాలని, బాగా పనిచేసే సెల్‌ఫోన్లు ఇవ్వాలని నినదించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ అధ్యక్షురాలు చింతపల్లి లక్ష్మి అధ్యక్షత వహించారు. శ్రామిక మహిళా నాయకురాలు డి.కళ్యాణి, సిఐటియు జిల్లా నాయకులు పివి.ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైద్యాన్ని ప్రజల చెంతకు చేర్చే కీలకమైన పని ఆశాలు చేస్తున్నారన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజల ఆరోగ్య సమస్యలను, వ్యాధులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వానికి తెలియజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం ఆన్‌లైన్ పనుల పేరుతో ప్రజల్లోకి వెళ్లనీయకుండా వేరే పనులు అప్పగించి, చేయకపోతే వేధింపులకు గురి చేసే పరిస్థితులు ఉన్నప్పటికీ పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే ఆశాల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్, ఆశాల యూనియన్ జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి మాట్లాడుతూ ఆశాలను జాబ్‌ఛార్ట్ ప్రకారం పని చేయనీయాలని, అదనపు పనులు అప్పగించరాదని డిమాండ్ చేశారు. గతంలో లేని వయస్సు, చదువు నిబంధనలు పెట్టి ఆశాలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆశాలు అందిస్తున్న సేవలకు నెలకు వేతనం రూ.26 వేలు ఇచ్చినా తక్కువేనన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వస్తున్న ఆశాలను ధర్నాకు వెళ్లొద్దంటూ రకరకాల నిర్బంధం ప్రయోగించడం దారుణమని, అయినప్పటికీ ఆశాలు అధిగమించి పెద్దసంఖ్యలో తరలొచ్చారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సమస్యను అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం ఇచ్చేందుకు సమాయత్తమవుతుండగా డిఎంహెచ్‌ఒ మహేశ్వరరావునే అక్కడికి చేరుకున్నారు. జిల్లా నాయకులు ఆయనకు వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మహేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై ఆశాలు స్పందిస్తూ హామీలు కాదని, కార్యాచరణ కావాలని కోరారు. దీనికి డిఎంహెచ్‌ఒ సమాధానమిస్తూ ఇప్పటికే పని చేయని సెల్‌ఫోన్లను వెనక్కి తీసుకుంటున్నామని, పనిచేసే సెల్‌ఫోన్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్‌ఎస్.కుమారి, రాజేశ్వరి, బేగం, వరలక్ష్మి, నళిని, సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు.

డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

అంగన్‌వాడీ పోస్టుల భర్తీలో మాయాజాలం..!

భీమవరం ప్రాజెక్టులో స్థానికులకు బదులు స్థానికేతరులకు పోస్టులు -అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల నియామకంలో అధికారులు జిమ్మిక్కులు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పోస్టుల భర్తీలో విద్యార్హత, వయస్సుతోపాటు స్థానికులకు పోస్టు కేటాయించాలనేది నిబంధన. అయితే ప్రభుత్వ నిబంధనలకు నీళ్లొదిలిన భీమవరం ప్రాజెక్టు అధికారులు ఇష్టానుసారం నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ చేపడితే పోస్టులు స్థానికులకే కేటాయించారా, లేక ఇతర ప్రాంతాల వారితో భర్తీ చేశారా అనేది వెలుగులోకి వస్తుందని పలువురు చెబుతున్నారు.

ప్రాజెక్టు పరిధిలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పలువురు అంగన్‌వాడీ పోస్టుల భర్తీ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రకటన రాగానే పలువురు సంబంధిత పత్రాలు తీసుకుని ఒకటికి రెండుసార్లు ప్రాజెక్టు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగి దరఖాస్తులు అందిస్తున్నారు. అయితే అంగన్వాడీ పోస్టుల భర్తీలో రాజకీయ పలుకుబడితోపాటు పెద్దఎత్తున సొమ్ము ముట్టజెప్పే వారికే అవకాశం దక్కుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాజెక్టు అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఖాళీ అయిన పోస్టుల వివరాలను బట్టి ఫలానా వార్డులో కార్యకర్త లేదా హెల్పర్ పోస్టు ఉంటుందని ముందుగానే రికమండేషన్ అభ్యర్థులకు తెలియజేస్తున్నట్లు సమాచారం. దీంతో వారు ఆ ప్రాంతంలోని ఏదోక డోర్ నెంబర్‌కు ఆధార్ మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యి అన్నీ సిద్ధం చేసుకున్నాక భర్తీ ప్రక్రియ తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. కొత్త పోస్టుల్లో భీమవరం అర్బన్‌కు చెందిన ఒక హెల్పర్‌కు కార్యకర్త పోస్టు ఇచ్చేందుకు ప్రాజెక్టు అధికారులు ముందుగానే ఆమెచే రిజైన్ చేయించి అన్నీ సిద్ధం చేసినట్లు సమాచారం. ఆమె కంటే కొందరు సీనియర్ హెల్పర్లు ఉన్నప్పటికీ ఆమెకు మాత్రం నేరుగా కార్యకర్త పోస్టు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భీమవరం అర్బన్ పరిధిలోని వేరే వార్డులో ఉన్న అంగన్వాడీ సెంటర్లో కార్యకర్త పోస్టు ఖాళీ కావడంతో ఆమె ఆధార్ అడ్రస్‌ను ముందుగానే ఆ ప్రాంతానికి మార్చుకోవాలని అధికారులే ఆమెకు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆ వార్డులోని అర్హులైన మహిళలకు అధికారులే అన్యాయం చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, అక్రమాలకు, అవకతవకలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిరువ్యాపారులకు వడ్డీ లేని రుణాలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం జగనన్న తోడు వడ్డీ లేని రుణాలను వరుసగా నాలుగో ఏడాది మొదటి విడత వడ్డీ రీయంబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ పి.ప్రశాంతి వర్చువల్‌గా తిలకించారు. సిఎం కార్యక్రమ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి జగనన్న తోడు ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా ఇచ్చే క్రమంలో అండగా నిలవడమే కాకుండా, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రీయంబర్స్‌మెంట్ నేరుగా జమ చేస్తున్నారన్నారు. చిరు వ్యాపారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలివిడతలో అందించిన రూ.10 వేలను క్రమంగా పెంచుతూ నేడు రూ.11 వేల నుంచి రూ.13 వేల వరకు పొందుతున్నారన్నారు. అర్హులైన వారు వడ్డీ లేని రుణాలకు దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు. జిల్లాలో వడ్డీ లేని రుణం పొందిన 22,604 మంది చిరు వ్యాపారుల ఖాతాల్లో నేడు వడ్డీ రీయంబర్స్‌మెంట్ కింద రూ.51,46,271 జమ చేసినట్లు తెలిపారు. ఏడో విడతలో 18,779 మందికి రూ.20.23 కోట్లు రుణాలు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. అనంతరం నమూనా చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, లీడ్‌బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, మెప్మా పీడీ గ్రంధి పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

వినతి అందిస్తున్న నేతలు

దళితుల భూముల్లో రెవెన్యూ జోక్యం ఆపాలని వినతి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఏళ్ల తరబడి దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లో గ్రామ రెవెన్యూ అధికారుల జోక్యం, వేధింపులు ఆపాలని కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, కెఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శులు కె.క్రాంతిబాబు, కళింగ లక్ష్మణరావు, గెడ్డం జార్జి డిమాండ్ చేశారు. మండలంలోని కొండ్రుప్రోలులో దళితుల భూముల్లో రెవెన్యూ అధికారుల అనుచిత జోక్యాన్ని నిరసిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో బాధితులతో కలిసి మంగళవారం తహశీల్దార్ వై.దుర్గాకిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తరతరాలుగా దళితులు సాగు చేసుకుంటున్న భూములను ఇళ్ల స్థలాల పేరుతో స్వాధీనం చేసుకుంటామని బెదిరించడం దారుణమన్నారు. దళితుల అధీనంలో ఉన్న భూములకు తక్షణం పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 0.35 సెంట్లు భూమికి పట్టాలు ఉన్నాయని చెబుతున్నా అధికారులు వినకపోవడం దారుణమన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో పేద దళితుల పొట్ట కొట్టడం అన్యాయమన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు తక్షణం పేదల భూములపై దౌర్జన్యాన్ని ఆపకపోతే ఉద్యమిస్తామన్నారు. త్వరలోనే అన్ని సంఘాలను కలుపుకుని ఆ భూములను పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్, బాధితులు దూలపల్లి సుజాత, పెద్దపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర డిమాండ్

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రతి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్‌ఎఫ్‌ఐ చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర తొమ్మిదో రోజు మంగళవారం వీరవాసరం చేరుకుంది. ఈ సందర్భంగా వీరవాసరం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులనుద్దేశించి జిల్లా అధ్యక్షుడు పి.వాసు మాట్లాడారు. కెజి టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్న ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయలేకపోగా ఎయిడెడ్ కళాశాలలను ప్రయివేటు పరం చేయడం దారుణమన్నారు. తగిన సదుపాయాలు లేక విద్యార్థులకు సక్రమంగా ఇంటర్న్‌షిప్ జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జి.ధనుష్, ఎస్‌ఎఫ్‌ఐ నేతలు ఎమ్‌డి.జాన్, కె.శాంతి, పి.నాగేంద్ర, సూరజ్, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

పెనుమంట్ర: ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర మంగళవారం మండలంలోని పొలమూరు చేరుకుంది. స్థానిక హైస్కూల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ బృందం విద్యార్థులతో మాట్లాడింది. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గేదెల ధనుష్ విద్యార్థులతో మాట్లాడారు. జిల్లాలో అనేక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. తక్షణం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మెగా డిఎస్‌సి ద్వారా భర్తీ చేసి నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పి.వాసు, నేతలు కేతా ప్రమోద్, నాగేంద్ర, జాన్, నవీన్, శాంతి, సూరజ్, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

వీరవాసరంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

మిషన్ భగీరథ దేశానికి ఆదర్శం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తెలంగాణలో నిర్మించిన మిషన్ భగీరథ దేశానికి ఆదర్శమని మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్, తెలంగాణ తాగునీటి సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్, ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి జె.మధుబాబు తెలిపారు. ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి కీలకోపన్యాసం చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ మధుబాబు మాట్లాడుతూ ఒక లక్ష్యం సాధించాలనే పట్టుదల ఉంటే దానిని సాకారం చేయవచ్చునన్నారు. దానికి ఉదాహరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలో మిషన్ భగీరథ పూర్తి చేయడమే కాకుండా, రెండు లక్షల కిలోమీటర్ల మేర పైపులైన్ నిర్మాణం కూడా పూర్తి చేశారన్నారు. ప్రతిరోజూ ఐదు వేల మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఫలితంగా తెలంగాణలో ప్రతి ఇంటికీ తాగునీటి వసతి కల్పించామని తెలిపారు. దేశంలో 2024 నాటికి తాగునీరు అందరికీ అందించాలనేది లక్ష్యమవ్వగా మూడు సంవత్సరాల ముందుగానే తెలంగాణ లక్ష్యాన్ని సాధించిందన్నారు. ఐక్యరాజ్యసమితి 2030 నాటికి తాగునీరు అందించాలని సూచించిందన్నారు. దేశం గర్వించే మిషన్ భగీరథ ప్రాజెక్టులో ఇంజినీరింగ్ ఇన్ చీఫ్, చీఫ్ ఇంజినీర్‌గా ఎస్‌ఆర్‌కెఆర్ పూర్వ విద్యార్థులు సేవలు అందించడం, కళాశాల దేశానికి అందిస్తున్న సేవలకు తార్కాణమన్నారు. తమ ఉన్నతికి కళాశాలే కారణమని మధుబాబు అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థులు నేటి విద్యార్థులకు స్ఫూర్తి అని అన్నారు. ఇటీవల అమెరికా న్యూజెర్సీలో జరిగిన ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజీ అలుమిని అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (సానా) పేరిట జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం తమ విద్యార్థుల మనస్సుల్లో కళాశాల చిరస్థాయిగా నిలిచి ఉంటుందనడానికి నిదర్శనమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో కళాశాల ప్రాంగణంలో ఒక ఆడిటోరియం నిర్మించాలని నార్త్ అమెరికాలో జరిగిన తమ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నిర్ణయించడం గర్వకారణమన్నారు. మూడు బ్రాంచీలతో ప్రారంభించిన కళాశాల నేడు 12 కోర్సులతో ప్రతియేటా పెద్దఎత్తున ప్లేస్‌మెంట్స్ అందిస్తూ ఉద్యోగంతో విద్యార్థి ఆనందంగా బయటికెళ్లేలా చేసేందుకు నిరంతరం కళాశాల యాజమాన్యం, సిబ్బంది కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యఅతిథి మధుబాబు గ్రాడ్యుయేట్స్‌కు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ ఛైర్మన్ పి.కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు (రాంబాబు), కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు, కళాశాల పాలకవర్గ సభ్యులు డాక్టర్ కెఎస్.విజయ నరసింహారాజు, కళాశాల డీన్ ఎవల్యూషన్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బిహెచ్‌పిఎన్.లక్ష్మి పాల్గొన్నారు.

పట్టా అందిస్తున్న మధుబాబు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో మాజీ మంత్రులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా పని చేయాలని మాజీ మంత్రి, బస్సు యాత్ర ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. టిడిపి చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర మంగళవారం భీమవరం చేరింది. ఈ సందర్భంగా ఆనంద ఫంక్షన్ హాల్లో జరిగిన భీమవరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతిపక్షాల ఓట్లు తొలగించడానికి పెద్దఎత్తున కుట్ర జరుగుతోందని, బూత్ లెవెల్ బాధ్యులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్లు పోకుండా చూడాలని సూచించారు. మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, కె.జవహర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు మద్యం దుకాణాలు తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు సిఎం జగన్ అప్పు తెచ్చారన్నారు. శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, పాలకొల్లు, ఉండి ఎంఎల్‌ఎలు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు మాట్లాడారు. బస్సు యాత్రకు తెలుగు తమ్ముళ్లు విస్సాకోడేరు వద్ద ఘన స్వాగతం పలికి ఆనంద ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహనరావు, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషగిరిరావు, టిడిపి నేతలు కోళ్ల నాగేశ్వరరావు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, మెరగాని నారాయణమ్మ, పొత్తూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

రాయితీపై కూరగాలివ్వాలని సిపిఎం నిరసన

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రభుత్వం రాయితీపై ప్రజలకు కూరగాయలు అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో కూరగాయలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు యడ్ల చిట్టిబాబు మాట్లాడారు. అన్ని రకాల కాయగూరలు కిలో రూ.50 నుండి రూ.వంద మధ్యలో ఉన్నాయని, టమాటా, పచ్చిమిర్చి, అల్లం కిలో వందకుపైబడి పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన రైతుబజార్ మూత పడిందని, తక్షణమే దానిని ప్రారంభించి ప్రజలకు సరసమైన ధరలకు కాయగూరలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరా పాండురంగారావు, కొత్తపల్లి నాగరాజు, చిలకలపూడి నాగేశ్వరరావు, వెలిది శ్రీను, అడ్డాల బ్రహ్మం, వీరన్న పాల్గొన్నారు.

పెన్నాడ అభివృద్ధికి కృషి చేస్తా : డిసిసిబి ఛైర్మన్ పివిఎల్

రూ.25 లక్షల వ్యయంతో పలు పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - పాలకోడేరు

పెన్నాడ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని డిసిసిబి ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహారాజు అన్నారు. గ్రామంలో వివిధ ప్రాంతాల్లో రూ.25 లక్షలతో నిర్మించనున్న ఆరు సీసీ రోడ్లు, ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటి రాజు)తో కలిసి పివిఎల్ మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచి చిల్లా అనూష సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పివిఎల్ అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేమన్నారు. అసంపూర్తిగా ఉన్న బిసి కమ్యూనిటీ హాల్‌ను పివిఎల్, ఎంపిపి చంటి రాజు పరిశీలించారు. మండల పరిషత్ నిధుల నుంచి బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

జగనన్న సురక్షను వినియోగించుకోవాలి

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మంగళవారం శృంగవృక్షం, పెన్నాడ అగ్రహారం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు ఆయా సర్పంచులు జంగం సూరిబాబు, చిల్లా అనూష సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా వలంటీర్ల వల్లే విజయవంతమైందని, అలాంటి వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మంతెన సుబ్రహ్మణ్యంరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, వైస్ ఎంపిపిలు ఆదాడ లక్ష్మీతులసి, సోడదాసి నరేష్, ఎంపిటిసిలు ఆరేపల్లి పెద్దవెంకటస్వామి, భారతి సూర్యకళ, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, ఎంపిడిఒ నూకల మురళీ గంగాధర్‌రావు, తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఎం.నాగభూషణరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న పివిఎల్ నరసింహారాజు

ప్రతి మహిళకూ ఆర్థిక మేధస్సు అవసరం

తెలంగాణ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ సునీతారావు

పాలకొల్లు: ప్రతి మహిళకూ ఆర్థిక మేధస్సు ముఖ్యమని, ఆర్థిక స్వేచ్ఛ రావాలంటే చదువు ద్వారా మంచి ఉద్యోగంలో స్థిరపడాలని తెలంగాణ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ సునీతారావు చెప్పారు. స్థానిక డిఎన్‌ఆర్ మహిళా డిగ్రీ కళాశాల 41వ వార్షికోత్సవంలో మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో మహిళలు చదువుకునేందుకు అవకాశాలు ఉండేవికాదని, ఇప్పుడు అవకాశాలతోపాటు పోటీ పెరిగిందని చెప్పారు. సెల్, ఫేస్‌బుక్ దూరంగా పెట్టి నిర్దిష్ట లక్ష్యంతో చదివితే ఆర్థిక మేధస్సు వస్తుందని చెప్పారు. డిగ్రీ మూడు సంవత్సరాలు కష్టపడి చదివితే తర్వాత 60 సంవత్సరాలు సుఖంగా ఉండవచ్చన్నారు. ఉన్నత స్థానాలకు వెళ్తే మీరు చదివిన కళాశాలకు మీరే ముఖ్యఅతిథిగా హాజరవు తారని చెప్పారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధా న్యత ఇవ్వాలని కోరారు. మీ లక్ష్యం ఉన్నతంగా ఉండి కలలు కంటే కాదని, రోజూ పట్టుదలతో కృషి చేయా లని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.శోభారాణి మాట్లా డుతూ ఈ సంవత్సరం నాక్ గుర్తింపు కోసం పట్టణ ప్రముఖుల సహాయంతో అన్ని వసతులూ సమకూర్చామన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు ఆరోగ్యంగా ఉండాలని సిపిడిసి సభ్యులు అడబాల వెంకట రమణ చెప్పారు. వివిధ పోటీల్లో ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేసారు. సిపిడిసి సభ్యులు కొమ్ముల మురళి, చోడిశెట్టి బారిస్టర్, శేషగిరిరావు, మైథిలి, నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సొంత సొమ్ముతో రహదారి నిర్మాణం

ప్రజాశక్తి - ఉండి

ప్రభుత్వం, నాయకులు పట్టించుకోకపోవడంతో 1,50,000 రూపాయల సొంత సొమ్ముతో సుమారు 80 మీటర్ల మేర రోడ్డు నిర్మాణాన్ని చేపట్టానని గుర్రం వీర్రాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే. మండలంలోని మహదేవపట్నం నుంచి వెదిశర్ల వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని తెలిపారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ నివసించేవారు రోడ్డు నిర్మించాలని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని, తానే సొంత డబ్బులు ఖర్చుపెట్టి రహదారి నిర్మాణానికి పూనుకున్నానని వీర్రాజు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో తన తల్లిదండ్రుల పేరిట ఫంక్షన్ హాల్ నిర్మించానని, నిరుపేదలు ఫంక్షన్లు చేసుకోవడానికి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - గణపవరం

డెంగీపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక మూడో సచివాలయం వద్ద డెంగీ మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్‌నాయుడు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు నివారించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములైతేనే డెంగీని నివారించవచ్చన్నారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 195 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. 50వ విడత ఫీవర్ సర్వే గణపవరంలోని అన్ని సచివాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జాలాది విల్సన్‌బాబు, ఎంఎల్‌హెచ్ పి.సున్నపు పాల్గొన్నారు.

మధుమేహాన్ని అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

షుగర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన పెంచుకోవాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అగ్ని మాపక అధికారి గణేష్ వెంకటరామారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌ఆర్‌డి (గ్రౌండ్)లో తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జోన్ ఛైర్‌పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారిని బాధిస్తున్న షుగర్ వ్యాధిని ముందుగానే గుర్తించి నివారణకు వ్యాయామం చేస్తూ, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని తెలిపారు. జోన్ ఛైర్ పర్సన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకుని, అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయవాది మానేపల్లి సుబ్బారావు గుప్తా మాట్లాడారు. అనంతరం షుగర్, బిపి, కొలెస్ట్రాల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైమండ్స్, వశిష్ట, లియో క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అన్నాక్యాంటీన్ ద్వారా అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వరుసగా 48వ వారం అన్నా క్యాంటీన్ ద్వారా మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో ఉన్నమట్ల రాజేష్ సహకారంతో స్థానిక తాలూకాఫీస్ సెంటర్లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, టిడిపి పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, మాజీ ఎంపిపి పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు, గంధం సతీష్ పాల్గొన్నారు.

మహానటులు రంగారావు, రాజేష్ ఖన్నా

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తెలుగు, హిందీ అగ్రచిత్రాలకు వన్నె తెచ్చిన మహానటులు ఎస్‌వి రంగారావు, రాజేష్ ఖన్నా అని పలువురు వక్తలు కొనియాడారు. భీమవరం క్విట్ ఇండియా స్తూపం వద్ద జిల్లా సర్వోదయ మండలి, పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్‌వి.రంగారావు, రాజేష్ ఖన్నా వర్ధంతిని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ చిత్రకారుడు, నటులు చెల్లబోయిన సుబ్బారావు మాట్లాడుతూ దుర్యోధనుడి పాత్ర ఇలా ఉంటుందని నిరూపించిన మహానటుడు ఎస్‌వి రంగారావు అని, హిందీ సినీ దిగ్గజాల్లో రాజేష్ ఖన్నా ఒకరని తెలిపారు. నాటక కళారంగ నిర్వాహకులు జవ్వాది శ్రీనివాస్, చుక్కనశ్రీ, అల్లూరి రాజేష్, ఉండపల్లి రమేష్ నాయుడు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఎస్‌వి రంగారావు మూడు దశాబ్దాలపాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో మూడొందల చిత్రాలకు పైగా నటించారని తెలిపారు. సహాయ పాత్రల్లో తనదైన ముద్ర వేశారాన్నరు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్, ఎస్‌కె.భాషా, చల్లా రాము, పేరిచర్ల లక్ష్మణవర్మ పాల్గొన్నారు.

రైల్వేగేటు వేయడంతో ట్రాఫిక్‌లో అంబులెన్స్

దారిచ్చి మానవత్వం చాటిన స్థానికులు

ప్రజాశక్తి - అత్తిలి

రైల్వే ట్రాక్ వద్ద ట్రాఫిక్‌లో ఉన్న సంజీవని వాహనం

సంజీవని వాహనం (అంబులెన్స్) రైల్వే గేటు పడడంతో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. అంబులెన్స్‌లో ఉన్న రోగి గుండెపోటుతో ఇబ్బంది పడడం చూసి చలించిన స్థానికులంతా వాహనాన్ని దారిమళ్లించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం 12 గంటల సమయంలో వరిఘేడులో ఓ వ్యక్తికి గుండెపోటు రావడంతో తణుకు చెందిన సంజీవని వాహనంలో భీమవరం ఆస్పత్రికి తీసుకెళ్తున్నారు. అయితే ఆ సమయంలో రైల్వే గేటు పడింది. రోగి బాధను చూసి చలించిన స్థానికులంతా వాహనానికి అడ్డుతొలగి వేరే దారిగుండా వాహనాన్ని మళ్లించి మానవత్వం చాటుకున్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

తణుకురూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఎం నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో గుబ్బల గోపి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ పట్టణంలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల సమస్యలు నేటికీ పరిష్కరించలేదన్నారు. నాలుగేళ్లయినా నేటికీ టిడ్కో ఇళ్లు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సమస్యలను ఎన్నోసార్లు విన్నవించినప్పటికీ పరిష్కారం చేయలేక పోయారన్నారు. కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నా వాటిని ఆపలేక పోయారన్నారు. నేటికీ పాడైన రోడ్లు వేయలేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ సిపిఎం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు అడ్డగర్ల అజయకుమారి, కామన మునిస్వామి, పిడి.మూర్తి, పిఎల్ నర్సింహారావు పాల్గొన్నారు.

ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

కల్లుగీత కార్మిక సంఘం

పోడూరు: వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో కల్లుగీత కార్మికులకు ఏంచేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కల్లుగీత కార్మిక సంఘం పాలకొల్లు డివిజన్ అధ్యక్షులు, గీత కార్మికులు విస్తృత సమావేశం స్థానిక సంత మార్కెట్‌లో రామాలయం వద్ద జక్కంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. డివిజన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం రియల్‌ఎస్టేట్‌దారులు, ఇటుక వ్యాపారులు విచ్చలవిడిగా తాడిచెట్లు నరికేస్తున్నా వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా పోరాడి సాధించుకున్న జిఒ 560 ప్రకారం ప్రతి సొసైటీకి ఐదెకరాల ప్రభుత్వ భూమి ఇచ్చి తాడి, ఈత చెట్లు పెంచుకునేందుకు అవకాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కడలి పాండు మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి బొక్కా చంటి మాట్లాడుతూ గీతన్నలను ఆదుకోవాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తోందన్నారు. ఈ సమావేశంలో గుబ్బల రామస్వామి, బండి రూపా వెంకటేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అర్హులకు సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ చెరుకువాడ

ప్రజాశక్తి - ఆచంట

కాళ్ల : లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న పివిఎల్

రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి పథకాలకు ప్రాధాన్యతిస్తున్న ప్రభుత్వం వైసిపి అని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఆచంట వేమవరం, భీమలాపురం గ్రామాల్లో ఆయా సర్పంచులు జక్కంశెట్టి చంటి, గుబ్బల మాధవరావు, అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రంగనాథరాజు పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలన్నారు. వాలంటరీ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, కర్నిబత్తుల కార్పొరేషన్ డైరెక్టర్ అందే బసవన్న, సొసైటీ అధ్యక్షులు వీర వీరభద్రం, ఎం.రామకృష్ణ, ఎంపిటిసి ఎ.నాగరాజు పాల్గొన్నారు.

కాళ్ల : ప్రస్తుతం ఉన్న పథకాలు 2024 మే తరువాత కూడా అమలు కావాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని, లేకుంటే పథకాలు ఆగిపోతాయని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. మంగళవారం ఏలూరుపాడులో జగనన్న సురక్షలో ఆయన పాల్గొని అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పివిఎల్ నరసింహరాజు మాట్లాడుతూ పేదల జీవితాలను మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి భూపతిరాజు జగ్గరాజు, ఎంపిపి పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్‌పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి కిషోర్‌కుమార్, తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, వైసిపి గ్రామ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు పాల్గొన్నారు.

పెనుగొండ: జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. కోడిపందేలదిబ్బ, నాగేశ్వరికాలనీలో రోడ్లు వేసిన ఘనత వైసిపిదేనని తెలిపారు. దేవలో రూ.17 కోట్లతో రోడ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎండిఒ శ్రీనివాస్ దొర, సర్పంచి శ్యామల సోనీ, మేడపాటి చంద్రమోహన్ రెడ్డి, ఎంపిపి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్తూరు: ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. కాళీపట్నం తూర్పు, రామన్నపాలెం-1 సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అర్హులకు ధ్రువ పత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ అనితకుమారి, ఎంపిడిఒ యు.బాబ్జిరాజు, వైస్ ఎంపిపి సుబ్బారావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: కుంచనపల్లిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డిపిఒ జివికె.మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. 2050 ధ్రువపత్రాలు అందజేశారు. సచివాలయ సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.విశ్వనాథ్, సొసైటీ ఛైర్మన్ తాతారావు, కార్యదర్శి ఆర్‌వి.బ్రహ్మం పాల్గొన్నారు.

గణపవరం : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు అన్నారు. కేశవరం సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపిపి దండు వెంకట రామరాజు పాల్గొన్నారు.

పెనుమంట్ర: టిడిపి, జనసేన చెప్పినట్టు ముందస్తు ఎన్నికలు రావని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. పొలమూరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీకి పెట్టింది పేరు పొలమూరు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు ప్రారంభమైందన్నారు. జగనన్న సురక్ష ద్వారా 2800 మంది లబ్ధిపొందారన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చెరువులను ప్రక్షాళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి కాకర రాజేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ, ఎంపిపి కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసురెడ్డి) పాల్గొన్నారు.

ఉండి : అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మండల ప్రత్యేక అధికారి ఎం.రవికుమార్ తెలిపారు. వాండ్రంలో సర్పంచి దాసరి వెంకటకృష్ణ అధ్యక్షతన, పెదపుల్లేరు గ్రామంలో సర్పంచి కరణం పార్వతి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడారు. అనంతరం అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అడబాల వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరాస్వామినాయుడు, మండల విస్తరణాధికారి అందే కొండలరావు, ఎంపిటిసి రాయి రావులమ్మ పాల్గొన్నారు.ం౦

పెనుమంట్రలో..

నేడు టిడిపి భారీ బైక్ ర్యాలీ

తాడేపల్లిగూడెం: టిడిపి నిర్వహిస్తున్న భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్ర సందర్భంగా బుధవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి తెలిపారు. బుధవారం ఉదయం 9:30కు కస్పా పెంటపాడు వేణుగోపాలస్వామి గుడి నుంచి బయలుదేరనున్న బస్సు యాత్ర పెదతాడేపల్లి వద్ద బహిరంగ సభ వద్దకు చేరుతుందన్నారు.

బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రామరాజు

'టిడిపికి మద్దతు తెలపండి'

వీరవాసరం: వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు మద్దతు తెలపాలని ఎంఎల్ఎ మంతెన రామరాజు కోరారు. టిడిపి చేపట్టిన భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర మంగళవారం వీరవాసరం నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రను ఎంఎల్ఎ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నందమూరుగరువు ఆంజనేయస్వామి గుడిలో పూజలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, వి.చంద్రశేఖర్, పార్థసారథి పాల్గొన్నారు.

హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, షరతుల్లేకుండా అమ్మఒడి పథకాన్ని కుటుంబంలో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ మంజూరు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుందర్, టి.అప్పలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి, సుందర్ మాట్లాడుతూ హాస్టళ్లలో సరైన మౌలిక సదుపాయాల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో పలు ప్రభుత్వ హాస్టళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డిమాండ్లు అమలు కాకుంటే రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌కు సమాయత్తం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.పవన్, సహాయ కార్యదర్శి ఎం.మణిదీప్, కొనకళ్ల వెంకట నరేష్ పాల్గొన్నారు.

చైతన్య రథసారధులకు సత్కారం

ప్రజాశక్తి - కాళ్ల

రథసారధులను సత్కరిస్తున్న టిడిపి నేతలు

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ టిడిపి చైతన్య రథయాత్ర మంగళవారం కాళ్ల చేరుకుంది. ఈ సందర్భంగా చైతన్య రథం డ్రైవర్ రవి, సహాయకుడు శ్రీనును టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్ సత్కరించి నూతన వస్త్రాలు, నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం మినీ మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన చైతన్య రథయాత్ర ఇప్పటివరకూ 25 నియోజకవర్గాల్లో విజయవంతంగా పూర్తయ్యిందన్నారు. వైసిపి అరాచక పాలనతో విసిగి వేశారిన ప్రజలు టిడిపి చైతన్య రథయాత్రకు నీరాజనాలు పట్టారన్నారు. జోన్-2 పరిధిలోని టిడిపి ముఖ్య నేతలంతా ఈ బస్సుయాత్రలో పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాల్లోని 34 నియోజకవర్గాల్లో టిడిపి విజయం ఖాయమని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్‌బాబు, చెరుకువాడ గ్రామ అధ్యక్షులు ఇర్రింకి బుజ్జి, ద్రోణాద్రి కనక నర్సింహస్వామి, బొక్కా సత్యనారాయణ పాల్గొన్నారు.

భవానీ ప్రసాద్‌కు అరుదైన గౌరవం

పాలకొల్లు : దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షులు నెల్సన్ మండేలా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రత్యేక వర్చువల్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టింది. దేశవ్యాప్తంగా శాంతి, సమాధానం, ఓర్పు, పట్టుదలకు మారుపేరుగా నిలుస్తూ ఎంతోమందిని శాంతి కర్తలుగా తయారు చేస్తున్న కొంతమంది సేవకులను గుర్తించి వారికి గ్లోబల్ పీస్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని పంపిణీ చేశారు. ఈ పురస్కారానికి పాలకొల్లు ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన విద్యారంగంలో విద్యార్థులకు శాంతి, సమాధానం, ఓర్పు, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నందుకు గాను అవార్డు, ప్రశంసా పత్రాన్ని సంస్థ ప్రతినిధులు దాసరి స్వప్న -మహేష్, పి. సురేష్ బాబు, పి అరుణకుమారి, ఏ. శ్రీనివాస్, బ్రాజ్ కిషోర్ ఆన్‌లైన్ ద్వారా ఆయనకు అందజేశారు. ఆయనకు ఈ పురస్కారం రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

చదరంగంతో ఉజ్వల భవిష్యత్తు

తాడేపల్లిగూడెం: మేధాశక్తికి పదును పెట్టి ఆడే చదరంగం క్రీడతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైసిపి యువ నాయకులు కొట్టు విశాల్ అన్నారు. స్థానిక డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మాస్టర్స్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్-16 చెస్ టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో మర్చిపోలేని క్రీడ చదరంగం అన్నారు. పిల్లల్లో క్రమశిక్షణ, చురుకుతనాన్ని ఈ క్రీడ పెంచుతుందన్నారు. మేధాశక్తిని ఉపయోగించి ఆడే చదరంగం క్రీడతో పిల్లల్లో తెలివితేటలు పెరుగుతాయన్నారు. పిల్లలు చదువులో మెరుగైన ఫలితాలు సాధించడానికి చదరంగం పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. ఇటువంటి టోర్నమెంట్ల ద్వారా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న మహేంద్ర వర్మను ప్రత్యేకంగా అభినందించారు. మాస్టర్స్ చెస్ అకాడమీ ఛైర్మన్ సిహెచ్‌ఎఆర్‌కె.వర్మ మాట్లాడుతూ తమ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. చీఫ్ ఆర్బిటర్ జీవి కుమార్ మాట్లాడారు.

పీజీ సెట్‌లో ఎస్‌కెఎస్‌డి విద్యార్థినుల ప్రతిభ

తణుకురూరల్: 2022-2023 విద్యా సంవత్సరానికి గాను పీజీ సెట్‌లో ఎస్‌కెఎస్‌డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు 8 మంది 100లోపు స్టేట్ ర్యాంకులు, 25 మంది 500లోపు ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి మాట్లాడుతూ ఇంత మంచి ర్యాంకులు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. విద్యార్థినులను వైస్ ప్రిన్సిపల్ లెఫ్టనెంట్ యు.లక్ష్మీ సుందరీబాయ్, కె.పద్మజారాణి అభినందించారు.

15 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి - ఆకివీడు

దుంపగడపలో పేకాట స్థావరంపై పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 15 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.1.84 లక్షలు, 14 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని భీమవరం డిటిహెచ్ ఇన్‌స్పెక్టర్ కె.కోటేశ్వరరావు తెలిపారు. ఈ దాడిలో సబ్ ఇన్‌స్పెక్టర్ అడబాల సతీశ్, ఎస్ఐబి సిబ్బంది, ఎస్ఐ సత్యసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - తణుకు

సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సంతృప్తికరమైన సేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తణుకు పురపాలక సంఘ పరిధిలో ఆరో వార్డు సచివాలయాన్ని జెసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. వార్డు సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టికను, సంక్షేమ పథకాల క్యాలెండర్లు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎనిమిదో వార్డు ఇంద్రయ్య నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని జెసి తనిఖీ చేశారు. అలాగే తణుకు పురపాలక సంఘ పరిధిలో ఉమెన్స్ కాలేజీ దగ్గర్లో ఉన్న 15 ఎకరాల దేవాలయ భూములను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ పిఎండి.ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుగొండ: దొంగరావిపాలెం పర్యాటక భూములను జెసి రామ్ సుందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక కేంద్రాల మరింత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందితే యువతీ, యువకులకు ఉపాధి ఉద్యోగావకాశాలు మెండుగా వస్తాయన్నారు. ఆయన వెంట తహశీల్దార్ ఎన్.గురుమూర్తిరెడ్డి, నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు.

శ్రీసూర్య విద్యార్థులకు సబ్‌కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - నరసాపురం

ఇటీవల ఐసెట్, పీజీసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన స్థానిక శ్రీసూర్య డిగ్రీ కళాశాల విద్యార్థులను సబ్‌కలెక్టర్ సూర్యతేజ మంగళవారం అభినందించారు. పల్లవి అద్దంకి హాల్ 76వ ర్యాంకు, దాసరి నమ్రత 865 ర్యాంకు సాధించారు. ఐసెట్‌లో 316వ ర్యాంకు సాధించిన ఎ.నాగ వెంకట సాయి కామాక్షిని సబ్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్వయిజర్ బి.రామచంద్రారెడ్డి, ఫిజిక్స్ విభాగాధిపతి ఎండి ఫాజిల్, కెమిస్ట్రీ విభాగాధిపతి కాసా జానకిరామ్ విద్యార్థులను అభినందించారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు ఓల్డ్ టౌన్ నాకు చెందిన బెల్లపు శ్రీనివాసు పాస్‌పోర్టు నెంబర్ S0961919 జిరాక్స్ నిమిత్తం టౌన్‌లోకి వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
బెల్లపు శ్రీనివాసు
S/o. దుర్గారావు
కొమరవరం రోడ్డు, ఓల్డ్ టౌన్, తణుకు
తణుకు మండలం
పశ్చిమగోదావరి జిల్లా -534211
సెల్: 9493460441

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 21 OF 2022

Between :
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ...Disputent
Versus
Mekala Rajesh and Others ...Opponents
To
Opp-5) Sundru Vijaya Kumar, S/0 Yesudasu, Occ- Medical Officer, and residing at D.No 23a-7-2, Balaji Temple Street. R R Peta, Eluru

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 25.07.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10:30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మానం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits
Ongole

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు (ఎక్సైజ్) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, వారి కోర్టులో
I.A.No. 213/2022
In O.S.No. 307/2020

బిట్వీన్:
శ్రీ చిలకలపూడి రామ్ గోపాల్ ...పిటీషనరు /వాది
అండ్
మేడిడి వరప్రసాద్ (డైడ్) ...రెస్పాండెంటు /ప్రతివాది
1. మేడిడి సుగుణజ్ఞానేశ్వరి
2. మేడిడి రాధిక ...ప్రపోజ్డ్ పార్టీస్/ఎల్ఆర్స్ ఆఫ్ డిఫెండెంట్/ R-2 & R-3

పై నెంబరు దావాలో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్టు పిటీషనులో రెస్పాండెంటు 2 మేడిడి సుగుణజ్ఞానేశ్వరి, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, రెస్పాండెంటు 3 మేడిడి రాధిక, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, R/o. డో.నెం. 27-1-48, ఏటిగట్టు, అమీనాపేట, ఏలూరు, ప॥గో॥జిల్లా అను వారలకు నోటీసులు అమలు కొరకు ది. 18-08-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని మీరు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు
19-07-2023 సెల్: 98484 83757

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు (ఎక్సైజ్) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, వారి కోర్టులో
I.A.No. 215/2022
In O.S.No. 307/2020

బిట్వీన్:
శ్రీ చిలకలపూడి రామ్ గోపాల్ ...పిటీషనరు /వాది
అండ్
మేడిడి వరప్రసాద్ (డైడ్) ...రెస్పాండెంటు /ప్రతివాది
1. మేడిడి సుగుణజ్ఞానేశ్వరి
2. మేడిడి రాధిక ...ప్రపోజ్డ్ పార్టీస్/ఎల్ఆర్స్ ఆఫ్ డిఫెండెంట్/ R-2 & R-3

పై నెంబరు దావాలో ఎల్.ఆర్.పిటీషనులో రెస్పాండెంటు 2 మేడిడి సుగుణజ్ఞానేశ్వరి, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, రెస్పాండెంటు 3 మేడిడి రాధిక, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, R/o. డో.నెం. 27-1-48, ఏటిగట్టు, అమీనాపేట, ఏలూరు, ప॥గో॥జిల్లా అను వారలకు నోటీసులు అమలు కొరకు ది.18-08-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని మీరు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు
19-07-2023 సెల్: 98484 83757

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు (ఎక్సైజ్) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, వారి కోర్టులో
I.A.No. 214/2022
In O.S.No. 307/2020

బిట్వీన్:
శ్రీ చిలకలపూడి రామ్ గోపాల్ ...పిటీషనరు /వాది
అండ్
మేడిడి వరప్రసాద్ (డైడ్) ...రెస్పాండెంటు /ప్రతివాది
1. మేడిడి సుగుణజ్ఞానేశ్వరి
2. మేడిడి రాధిక ...ప్రపోజ్డ్ పార్టీస్/ఎల్ఆర్స్ ఆఫ్ డిఫెండెంట్/ R-2 & R-3

పై నెంబరు దావాలో సెట్ ఎసైడ్ ది ఎబేట్‌మెంటు ఆర్డరు పిటీషనులో రెస్పాండెంటు 2 మేడిడి సుగుణజ్ఞానేశ్వరి, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, రెస్పాండెంటు 3 మేడిడి రాధిక, తండ్రి: లేటు మేడిడి వరప్రసాద్, R/o. డో.నెం. 27-1-48, ఏటిగట్టు, అమీనాపేట, ఏలూరు, ప॥గో॥జిల్లా అను వారలకు నోటీసులు అమలు కొరకు ది.18-08-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని మీరు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు
19-07-2023 సెల్: 98484 83757

In The Court Of The 4th Addl. Junior Civil Judge :: Kakinada
O.S.No. 1057/2021

Between:
1) M/s. New India Assurance Co. Ltd., Rep. by its Divisional Manager, Subhadra Arced, Bhanugudi Jn. Kakinada and another. ...*Plaintiffs*
AND
Puttapudi Sri Venkata Raju and another ...*Defendants*
TO: D-2:
Bommana Prasad, S/o. Ramarao, Aged 35 Yrs, Driver of Lorry Bearing No. AP 16 TX 9959, R/o. Kaikaram, Unguturu, W.G.District. (Licence No. DLFAP03778602003 & Badge No.23612)

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీ నగర్,
కాకినాడ. సెల్: 98660 33899

CHANGE OF NAME

I, **NARAYANA REDDY SATTI (New Name),** S/o. Satyanarayana Reddy previously called **SATTI SATYA NARAYANA REDDY (Old Name),** Male, Aged 54 Years, Resident of Door No.10-16-17, Tallamudunurupadu, Tadepalligudem Town, W.G. Distrct, and A.P.-534102, India, solemnly declare My name **NARAYANA REDDY SATTI** in my **Passport No. K8771618** in wrongly mentioned my name **SATTI SATYANARAYANA REDDY** instead of **NARAYANA REDDY SATTI.** The Passport authorities Visakhapatnam kindly change my name as **NARAYANA REDDY SATTI.** I have applied for the change of spelling correction of Name and Surname in my Passport.

నోటీసు
మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి వారు, ఏలూరు
O.S. No. 30/2022

బిట్వీన్:
శ్రీ సూరె శ్రీ చంద్రశేఖరసాయి -వాది
మరియు
శ్రీ నిమ్మల విశ్వ కృష్ణ బాలాజీ మరియు అనదర్ -ప్రతివాదులు

పై నెంబరు దావాలో శ్రీ నిమ్మల విశ్వకృష్ణ బాలాజీ, తండ్రి: శ్రీ రామాంజనేయులు, డోరు నెం. 9-108, వెలమపేట, భీమడోలు, భీమడోలు మండలం, పశ్చిమగోదావరి జిల్లా అను వారు మొదటి ప్రతివాదిగాను, శ్రీ నిమ్మల లీలావతి, భీమడోలు రెండవ ప్రతివాదిగాను ఉన్నారు. మీకు శ్రీ కోర్టు వారి నుంచి ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేసియున్నారు. కావున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, ది. 02-8-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టులో మీరు గాని, లేదా మీ వకీలు ద్వారా గాని వచ్చి మీ వాదనలు తెలుపుకోవలసినదిగా కోరుచున్నాము. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు వెలువబడును.

C.A.P.SRINIVASA RAMANUJACHARYULU
A.SIRISHA, Advocates
ఏలూరు Eluru, Cell: 9441907930
ది.13-7-2023